గుడుంబాపై ఉక్కుపాదం

- మారుమూల గ్రామాల్లో ఎక్సైజ్‌శాఖ విస్తృత దాడులు
- 217మంది బైండోవర్, 96మందిపై కేసులు

తొర్రూరు: ఇల్లు, ఒళ్లును గుల్ల చేసే గుడుంబాపై ఆబ్కారీ శాఖ ఉక్కుపాదం మోపుతోంది. తొర్రూరు డివిజన్ పరిధిలోని గ్రామాలు, తండాల్లో నిఘా తీవ్ర తరం చేస్తూ దాడులను విస్తృత పరుస్తోంది. నాటు సారా తయారీ, రవాణాలను కట్టడి చేసేందుకు నిత్యం వాహన తనిఖీలు, దారికాపులు నిర్వహిస్తున్నారు. సారా తయారీదారులపై ఎక్సైజ్ శాఖ అధికారులు కఠినంగా వ్యవహరిస్తున్నారు. ఇందులో భాగంగా నాటుసారా వల్ల కలిగే అనర్థాలు, చట్టాలపై అధికారులు అవగాహన కల్పిస్తున్నారు.

పథకాల నిలిపివేతకు సిఫారసు

నాటుసారా తయారీ, రవాణాపై ఎక్సైజ్ అధికారులు కఠినంగా వ్యవహరిస్తున్నారు. నిందితులపై కేసులు నమోదు చేసి జైలుకు పంపడంతో పాటు రైతు భరోసా, ఆసరా పింఛన్, రేషన్ బియ్యం తదితర ప్రభుత్వ పథకాల నిలిపివేతకు ఆయా శాఖలకు సిఫారసు చేస్తున్నారు. గుడుంబా నిర్మూలనకు ఉక్కుపాదం మోపుతున్నారు.

స్పెషల్ డ్రైవ్‌తో ఫలితాలు..

నాటుసారా నివారణపై ఎక్సైజ్ అధికారులు ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. జనవరి 16నుంచి ఫిబ్రవరి 15 వరకు ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. తొర్రూరు డివిజన్ పరిధిలోని పెద్ద వంగర, దంతాలపల్లి, మరిపెడ, నర్సింహుల పేట, నెల్లికుదురు, తొర్రూరు, చిన్నగూడూరు మండలాల్లో విస్తృత దాడులు నిర్వహించారు. ఈదాడుల్లో 217 మందిని తహసీల్దార్ల ఎదుట బైండోవర్ చేశారు. 117 మందిని అదుపులోకి తీసుకుని 96 మందిపై కేసులు నమోదు చేశారు. 584 లీటర్ల నాటుసారా, 3477 కిలోల నల్లబెల్లం, 261 కిలోల పటికను స్వాధీనం చేసుకున్నారు. 5130 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేయడంతో పాటు 32 వాహనాలను సీజ్ చేశారు. 16 మందిపై బ్రీచ్ కేసులు నమోదు చేసి ఆరుగురిని రిమాండ్‌కు తరలించారు. వారికి రూ.2.30లక్షల జరిమానా విధించారు. వివిధ నేరాల్లో పట్టుబడిన 59 వాహనాలకు వేలం వేశారు.


తొర్రూరు డివిజన్‌లో ఎక్సైజ్ శాఖ దాడులు

ప్రణాళికతో నియంత్రణ



గుడుంబాను అరికట్టేందుకు ఈనెల 15 వరకు చేపట్టిన స్పెషల్ డ్రైవ్ సత్ఫలితాలనిచ్చింది. ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి వరుస దాడులు నిర్వహించాం. బెల్లం, పటిక అమ్మకాల నుంచి మొదలుకుని, నాటుసారా తయారీ, రవాణా చేసే వారిని గుర్తించి కేసులు నమోదు చేశాం. తొర్రూరును గుడుంబా రహిత ప్రాంతంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యం.

– ప్రవీణ్, ఇన్‌చార్జ్ ఏఈఎస్, తొర్రూరు

పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి

మహబూబాబాద్ రూరల్: కేంద్ర ప్రభుత్వం ఏప్రిల్ 1నుంచి దేశ వ్యాప్తంగా తీసుకువస్తున్న యూనిఫైడ్ పెన్షన్ స్కీం విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని తెలంగాణ రాష్ట్ర కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి అవునూరి రవి డిమాండ్ చేశాడు. సీపీఎస్ రద్దు కోరుతూ మహబూబాబాద్ మండలంలోని కంబాలపల్లి మండల ప్రజాపరిషత్ ప్రాథమిక పాఠశాలలో భోజన విరామ సమయంలో ప్లకార్డులతో శుక్రవారం నిరసన తెలిపారు. తెలంగాణ రాష్ట్ర కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయిస్ యూనియన్ హైదరాబాద్‌లో మార్చి 2వ తేదీన నిర్వహించే యుద్ధభేరిని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో హెచ్‌ఎం లక్ష్మి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


నిరసన తెలుపుతున్న ఉపాధ్యాయులు

విద్యార్థులు రోల్‌మోడల్‌గా ఉండాలి

- డీఐఈఓ మదార్‌గౌడ్

మహబూబాబాద్ అర్బన్: సమాజంలో విద్యార్థులు ఒక రోల్‌మోడల్‌గా ఉండాలని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి మదార్‌గౌడ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని శ్రీచైతన్య ఒకేషనల్ కళాశాలలో శుక్రవారం వీడ్కోలు సమావేశానికి ముఖ్య అతిథిగా డీఐఈఓ మదార్‌గౌడ్ హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో కళాశాల చైర్మన్ చల్లగాలి మోజేష్, ఎస్సీ హాస్టల్ వార్డెన్ తిరుమలరావు, ప్రిన్సిపాల్ పుల్లరావు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న డీఐఈఓ మదార్

క్లుప్తంగా

వాటర్ ప్లాంటు బహూకరణ



కురవి: మండల కేంద్రంలోని ఆర్యవైశ్య అన్నదాన సత్రానికి మహబూబాబాద్ వాసవీ క్లబ్ కపుల్స్ సేవా కార్యక్రమంలో భాగంగా రూ.45వేల విలువైన వాటర్ ప్లాంటును శుక్రవారం బహూకరించారు. క్లబ్ కపుల్స్ అధ్యక్షుడు నాళ్ల వేణుగోపాల్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఇంటర్నేషనల్ అడ్మినిస్ట్రేటివ్ సీనియర్ వైస్ ప్రసిడెంట్ మాలే యోగేశ్వర రావు ప్లాంటును ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో వల్లాల రమేష్, ఈగ శ్రీనివాస్, పల్లపోతుల లక్ష్మీనారాయణ, జంగాల సదాశివుడు, తల్లాడ అంబరీష, తల్లాడ విజయ్, శ్రీరంగం నవీన్ పాల్గొన్నారు.

పాఠశాలకు ప్యూరిఫయర్..

నెల్లికుదురు: మండలంలోని మేచరాజుపల్లి హైస్కూలులో పనిచేసిన రిటైర్డ్ హెచ్‌ఎం సంపత్‌రావు రూ.32వేలతో ప్యూరిఫయర్ వాటర్ ప్లాంటును శుక్రవారం పాఠశాలకు బహూకరించాడు. కార్యక్రమంలో ఎంఈఓ ఏ.రాందాస్, హెచ్‌ఎం మంగతాయి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నియోజకవర్గ ఇన్‌చార్జ్‌గా కుమార్



డోర్నకల్: లంబాడ హక్కుల పోరాట సమితి ఏక్ మత్రో డోర్నకల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్‌గా దారావత్ కుమార్‌ను నియమించారు. శుక్రవారం సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వాంకుడోత్ మంగీలాల్ నాయక్ నియామక పత్రం అందించారు. కార్యక్రమంలో సంఘ నాయకులు బానోత్ రాందాస్, బాదావత్ రాజారాం, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

సమ్మె నోటీస్ అందజేత

నెహ్రూసెంటర్: పెంకు ఫ్యాక్టరీల్లో పని చేస్తున్న కార్మికులకు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని తెలంగాణ టైల్స్ వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్‌టీయూ అనుబంధం) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్‌కె.మధార్ అన్నారు. వేతన పెంపుపై యజమానులు స్పందించకపోవడంతో సమ్మె నోటీసును శుక్రవారం కార్మికశాఖ అధికారికి అందజేశారు. కార్యక్రమంలో నాయకులు దుర్గాప్రసాద్, బి.లింగ్యా, భాస్కర్‌రెడి, తదితరులు పాల్గొన్నారు.

పాపన్న విగ్రహావిష్కరణ



మరిపెడ రూరల్: మరిపెడ మండలం గుండెపుడి గ్రామంలో కంఠమహేశ్వర పండుగ సందర్భంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని గౌడ కులస్తుల ఆధ్వర్యంలో శుక్రవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో విగ్రహ దాత బయ్య సోమయ్య, గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు జెర్రిపోతుల వెంకన్న, రేఖ శ్రీనివాస్, ఉప్పలయ్య, సుధాకర్, బోడపట్ల రవి, వెంకన్న పాల్గొన్నారు.

వైద్యుల ఖాళీలను వెంటనే భర్తీ చేయాలి

- సీపీఎం మండల కార్యదర్శి అలువాల సత్యవతి

గార్ల: గార్లలోని 30 పడకల సీహెచ్‌సీలో స్పెషలిస్ట్ వైద్యుల ఖాళీలను వెంటనే భర్తీ చేసి, మండల ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించాలని సీపీఎం మండల కార్యదర్శి అలువాల సత్యవతి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. సీహెచ్‌సీ ఆస్పత్రిని ఏడేళ్ల క్రితం ప్రభుత్వం రూ.5కోట్లు వెచ్చించి సకల సౌకర్యాలతో నిర్మించింది కాని, స్పెషలిస్ట్ వైద్యుల భర్తీ చేయడంలో ఘోరంగా వైఫల్యం చెందిందని ఆమె ఆరోపించారు. ఇప్పటికైనా ఎంపీ, ఎమ్మెల్యే, కలెక్టర్ స్పందించి ఆస్పత్రిలో స్పెషలిస్ట్ వైద్యులను వెంటనే భర్తీ చేయించాలన్నారు. లేకుంటే దీక్షకు పూనుకుంటామని ఆమె హెచ్చరించారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు కందునూరి శ్రీనివాస్, వీరస్వామి, గోవింద్, లోకేశ్వరరావు, మౌనిక, నాగమణి, రాజారావు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న సత్యవతి

క్రషర్ మిల్లును మూయించాలి

- సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు నల్లు సుధాకర్‌రెడ్డి

కురవి: అనుమతులు లేకుండా అక్రమంగా గుట్టలను కొల్లగొడుతూ నిర్వహిస్తున్న క్రషర్ మిల్లును మూయించాలని సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు నల్లు సుధాకర్‌రెడ్డి డిమాండ్ చేశాడు. శుక్రవారం పార్టీ ప్రతినిధి బృందం కురవి శివారులో ఉన్న గుట్టలను పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 188 సర్వే నంబర్‌లో ప్రభుత్వం అసైన్డ్ చేసిన భూమిని లీజుకు తీసుకుని తమ పట్టా భూమిలో క్రషర్ మిల్లు పెట్టుకుని ప్రభుత్వ భూములను కొల్లగొడుతున్నారని ఆరోపించారు. వెంటనే క్రషర్ మిల్లును మూయించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి కర్నం రాజన్న, నాయకులు బుర్ర సమ్మయ్య, తురక రమేష్, కన్నె వెంకన్న పాల్గొన్నారు.


గుట్టను పరిశీలిస్తున్న నాయకులు

ప్రపంచ టైలర్స్ డే వేడుకలు


నెహ్రూసెంటర్: హోప్స్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న సంఘం నాయకులు

నెహ్రూసెంటర్: రెడీమేడ్ పోటీ ప్రపంచంలో కుదేలైన టైలర్లను ప్రభుత్వం ఆదుకోవాలని మేరు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సోమ కోటేశ్వర్ రావు, అడగ మల్లికార్జున్ అన్నారు. ప్రపంచ టైలర్స్ డేను పురస్కరించుకుని సంఘం ఆధ్వర్యంలో కుట్టు మిషన్ రూపకర్త విలియం హోప్స్ చిత్రపటానికి పూలమావేసి శుక్రవారం నివాళులర్పించారు. అనంతరం సీనియర్ టైలర్లను సన్మానించారు. కార్యక్రమంలో రమేశ్, ప్రవీణ్, అశోక్ పాల్గొన్నారు.

డోర్నకల్: పట్టణ టైలర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం టైలర్స్ డే వేడుకలు నిర్వహించారు. కుట్టు మిషన్ పితామహుడు విలియం హోప్స్ చిత్రపటానికి అసోసియేషన్ అధ్యక్షుడు గూడెల్లి సోమేశ్వర్ పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వెంకన్న, వెంకటేశ్వర్లు, కొమురయ్య, కృష్ణ పాల్గొన్నారు.

విద్యార్థులు శాస్త్రవేత్తలుగా ఎదగాలి

జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా జిల్లా వ్యాప్తంగా పాఠశాలల్లో శుక్రవారం సైన్స్ డే నిర్వహించారు. ఈసందర్భంగా సీవీ రామన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులకు సైన్స్ ఎగ్జిబిషన్, ప్రాజెక్ట్, వ్యాసరచన, డ్రాయింగ్, క్విజ్, ఉపన్యాస పోటీలను నిర్వహించారు. విద్యార్థులు సైన్స్ ఎగ్జిబిట్లు ప్రదర్శించారు. ఉపాధ్యాయులు మాట్లాడుతూ.. విద్యార్థులు సైన్స్‌పై అవగాహన పెంచుకొని, శాస్త్రవేత్తలుగా ఎదగాలని సూచించారు.

– సాక్షి నెట్‌వర్క్


డోర్నకల్: సెయింట్ పాల్స్ స్కూల్‌లో సైన్స్ ప్రదర్శనను తిలకిస్తున్న సీఐ రాజేష్


మహబూబాబాద్ రూరల్: మాధవాపురం జెడ్పీ హైస్కూల్‌లో సైన్స్ డే వేడుకలు


కేసముద్రం: పెనుగొండ జెడ్పీ హైస్కూల్‌లో..


కురవి: రామన్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు


పెద్దవంగర: విద్యార్థుల ఎగ్జిబిట్స్‌ను పరిశీలిస్తున్న శాస్త్రవేత్త మాలతి


గూడూరు: మండల కేంద్రంలోని జెడ్పీహెచ్‌ఎస్‌లో..


గార్ల: నిర్మలా హైస్కూల్‌లో..


మానుకోటలో చిన్నారి ప్రదర్శించిన సైన్స్ ప్రయోగం


మరిపెడ రూరల్: వీరారం హైస్కూల్‌లో..


బయ్యారం ప్రభుత్వ పాఠశాలలో..


తొర్రూరు: కస్తూర్బా పాఠశాలలో సైన్స్ వేడుకలు

ఆటల పోటీలు



దంతాలపల్లి: మండలకేంద్రంలోని అక్షర పాఠశాలలో సైన్స్ దినోత్సవం పురస్కరించుకొని శుక్రవారం విద్యార్థుల తల్లిదండ్రులకు ఆటలపోటీలు నిర్వహించారు. పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందించినట్లు ప్రిన్సిపాల్ యాకయ్య తెలిపారు. కార్యక్రమంలో మండల వైద్యాధికారి చైతన్య, వ్యవసాయ అధికారి వాహిని పాల్గొన్నారు.

ఆర్థికసాయం

కేసముద్రం: కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని ధన్నసరికి చెందిన ఆటోడ్రైవర్ కొండ నాగన్న అనారోగ్యంతో బాధపడుతున్నాడు. ఈమేరకు శుక్రవారం కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు అంబటి మహేందర్‌రెడ్డి, చిలువేరు సమ్మయ్యగౌడ్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొండ సురేష్ పరామర్శించారు. రూ.5వేల ఆర్థికసాయాన్ని బాధిత కుటుంబానికి అందజేశాడు.

బైండోవర్ ఉల్లంఘన.. రూ.లక్ష జరిమానా

కేసముద్రం: కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని గిర్నితండాకు చెందిన బానోతు పద్మ, అమీనాపురానికి చెందిన ఆంగోతు జ్యోతి అనే ఇద్దరు మహిళలు, బైండోవర్‌ను ఉల్లంఘించినందుకు ఒక్కొక్కరికి రూ.50వేల చొప్పున తహసీల్దార్ దామోదర్ శుక్రవారం జరిమానా విధించినట్లు గూడూరు ఎక్సైజ్ సీఐ భిక్షపతి తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. పద్మ, జ్యోతి అనే ఇద్దరు మహిళలు గతంలో నాటుసారా అమ్ముతూ పట్టుబడి, బైండోవర్ నియమాలను ఉల్లంఘిస్తూ మళ్లీ పట్టుబడ్డారు. దీంతో ఇద్దరిని కేసముద్రం తహసీల్దార్ ఎదుట హాజరు పర్చగా, బైండోవర్ ఉల్లంఘన నియమాలను పాటించనందుకు ఇద్దరికి ఒక్కొక్కరికి రూ.50వేల చొప్పున రూ.లక్ష జరిమానా విధించారు. విధించిన జరిమానాను వారు చెల్లించారు. కార్యక్రమంలో ఎక్సైజ్‌శాఖ ఎస్సై శీలం రాజేశ్వరి, హెడ్‌కానిస్టేబుల్ బుచ్చయ్య, కానిస్టేబుల్‌లు పాల్గొన్నారు.


జరిమానా విధిస్తున్న ఎక్సైజ్ శాఖ అధికారులు

క్రమశిక్షణతో కూడిన విద్యను అందించాలి

తొర్రూరు రూరల్: ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్న నిరుపేద విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన విద్యను అందించాలని ఎంఈఓ మహంకాళి బుచ్చయ్య సూచించారు. శుక్రవారం మండలంలోని ఈదులకుంట తండా, వెలికట్ట, ఎస్సీ కాలనీ వెలికట్ట ప్రభుత్వ పాఠశాలలను ఆకస్మికంగా ఎంఈఓ తనిఖీ చేశారు. ఉపాధ్యాయుల హాజరుశాతం రిజిస్టర్లను, విద్యార్థుల నైపుణ్యాన్ని పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో హెచ్‌ఎంలు మాధవి, ఉమాదేవి, యాకయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బోధన అభ్యసన సామగ్రి మేళా



మరిపెడ రూరల్: మరిపెడ మండలం చిల్లంచర్ల ప్రాథమిక పాఠశాల కాంప్లెక్స్ పరిధిలో బోధన అభ్యసన సామగ్రి మేళాను శుక్రవారం నిర్వహించారు. ఈసందర్భంగా కాంప్లెక్స్ పరిధిలోని పాఠశాల విద్యార్థులు పాల్గొని తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు తెలియజేసే పలు పండుగల ఉపకరణాలను వేషధారణలో ప్రదర్శించారు. కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్‌ఎం జయ, ఉపాధ్యాయులు యాకయ్య, సామ్సాన్, సుధాకర్, సంపత్, శ్రీశైలం, వెంకట్‌రెడ్డి, సంతోష్ పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

దివ్యాంగులు ఉద్యమించాలి

మహబూబాబాద్: ఆత్మగౌరవ హక్కుల సాధన కోసం దివ్యాంగులు ఉద్యమించాలని సంఘం జిల్లా అధ్యక్షుడు బాలకృష్ణ పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలో శుక్రవారం వికలాంగుల హక్కుల జాతీయ వేదిక ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు బాల కృష్ణ, నరేష్, సరిత, సారయ్య, నాగలక్ష్మి, మణెమ్మ పాల్గొన్నారు.

తునికాకు టెండర్లు నిర్వహించాలి

మహబూబాబాద్: తునికాకు టెండర్లు నిర్వహించాలని, 50ఆకుల కట్టకు రూ.6చెల్లించాలని సంఘం జిల్లా నాయకుడు వెంకటేశ్వర్లు డిమాండ్ చేశాడు. అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన చేసి తహసీల్దార్ భగవాన్‌రెడ్డికి వినతిపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో భాస్కర్‌రెడ్డి, భిక్షపతి, రాములు, వెంకటయ్య పాల్గొన్నారు.

జలాభిషేకం..

మరిపెడ రూరల్: మరిపెడ మండలం గుండెపుడి గ్రామంలో కంఠమహేశ్వర పండుగను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. గౌడ కులస్తులు స్వామికి జలాభిషేకం చేశారు. కార్యక్రమంలో గోప మండల ప్రధాన కార్యదర్శి మహేష్‌గౌడ్, బోడపట్ల శ్రీనివాస్, మహేందర్, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

వైద్యశిబిరం

తొర్రూరు రూరల్: పల్లె దవాఖానాల్లో ప్రజల వద్దకే వెళ్లి వైద్యం అందిస్తున్నట్లు డాక్టర్ ఫాతిమా ఫరా అన్నారు. శుక్రవారం మండలంలోని వెలికట్ట గ్రామ పల్లె దవాఖానాలో అందిస్తున్న 12రకాల వైద్యసేవలపై అవగాహన కల్పించి, వైద్య పరీక్షలు చేశారు.

విజయవంతం చేయాలి

గంగారం: ఏప్రిల్ 7,8,9 తేదీల్లో కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా రేకమోరీ మండలం జోడెన్‌ఘట్‌లో జరిగే రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని తుడుం దెబ్బ సాంస్కృతిక రాష్ట్ర కోకన్వీనర్ ఆగబోయిన రవి అన్నారు. కొత్తగూడ మండలంలోని ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో రాష్ట్ర కోకన్వీనర్ సిద్ధబోయిన సంజీవ్, జిల్లా అధ్యక్షుడు కుంజ నర్సింగరావు, జిల్లా ఉపాధ్యక్షుడు అల్లెం జంపయ్య, సిద్ధబోయిన లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

కేసు నమోదు

బయ్యారం: అపరిశుభ్ర పరిసరాలతో నిర్వహిస్తున్న బేకరీ యజమాన్యంపై శుక్రవారం ఫుడ్ ఇన్‌స్పెక్టర్ రోహిత్‌రెడ్డి కేసు నమోదు చేశారు. వివరాలు ఇలా ఉన్నాయి.. బయ్యారం బస్టాండ్ సెంటర్‌లోని బ్రహ్మలింగేశ్వర బేకరీల్లో తయారు చేస్తున్న ఆహార పదార్థాల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించడం లేదని ఫుడ్ ఇన్‌స్పెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. దీంతో తనిఖీలు నిర్వహించి శాంపిల్స్ సేకరించటంతోపాటు అపరిశుభ్ర పరిసరాలపై కేసు నమోదు చేసినట్లు ఫుడ్ ఇన్‌స్పెక్టర్ తెలిపారు.

దాతకు సన్మానం



గార్ల: గార్లలోని బాలికోన్నత పాఠశాలకు దాత, ఎన్నారై మైనంపాటి మురళీధర్‌రెడ్డి, శైలజారెడ్డి దంపతులు రూ.75వేల వ్యయంతో స్టేజీ నిర్మించారు. శుక్రవారం హెచ్‌ఎం, ఉపాధ్యాయులు కలిసి దాత ఎన్నారై దంపతులను శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం ఎం సుందర్‌కుమార్, రాంప్రసాద్, రమేష్‌బాబు, అప్పయ్య, శ్రీనివాస్, కృష్ణగౌడ్ పాల్గొన్నారు.

నియోనేటల్ అంబులెన్స్‌పై అవగాహన

మహబూబాబాద్ రూరల్: నియోనేటల్ ఎమర్జెన్సీ సేవలు, అంబులెన్స్ అవసరాలపై మహబూబాబాద్ మండలంలోని కంబాలపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం అవగాహన కల్పించారు. ఈఎంటీ మహేందర్, పైలట్ పప్పుల వెంకన్న మెడికల్ ఆఫీసర్, ఏఎన్‌ఎంలు, ఆశలకు వివరించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సాధారణ కాన్పులు జరిగినప్పుడు నవజాత శిశువుల వైద్య ఆరోగ్య పరీక్షల కోసం జిల్లా ఆస్పత్రికి తరలించే క్రమంలో నియోనేటల్ అంబులెన్స్ ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.

అర్ధరాత్రి అగ్ని ప్రమాదం

మహబూబాబాద్ రూరల్: జిల్లా కేంద్రంలోని శ్రావణి బార్ అండ్ రెస్టారెంట్ ఆవరణలోని చెట్లు అంటుకుని గురువారం అర్ధరాత్రి అగ్ని ప్రమాదం జరిగింది. రోజు మాదిరిగానే రెస్టారెంట్ నిర్వాహకులు వాళ్ల సమయం ముగిశాక బంద్ చేసి వెళ్లిపోయారు. అర్ధరాత్రి రెండు గంటల సమయంలో ఒక్కసారిగా మంటలు చెలరేగి భారీ అగ్ని ప్రమాదానికి దారితీశాయి. స్థానికులు ఇచ్చిన సమాచారంతో అగ్నిమాపక సిబ్బంది ఘటన స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. పెనుప్రమాదం తప్పిందని స్థానికులు తెలిపారు.

గురువులు ఎల్లకాలం గుర్తుంటారు..

డోర్నకల్: బాధ్యతాయుతంగా విద్యను బోధించే గురువులు విద్యార్థులకు ఎల్లకాలం గుర్తుంటారని ఎంఈఓ ఆంగోత్ లక్ష్మానాయక్ తెలిపారు. డోర్నకల్ జీపీఎస్ హెచ్‌ఎం రోజిలిన్, బూరుగుపాడు ఎంపీపీఎస్ హెచ్‌ఎం పీఏ రత్నం శుక్రవారం పదవీ విరమణ పొందగా ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీనివాసనాయక్, స్కూల్ కాంప్లెక్స్ హెచ్‌ఎంలు బండి నర్సింహరావు, రుక్మాంగధరరావు, వీరభద్రరావు, విద్యుత్ శాఖ డీఈ విజయ్, పీఆర్‌టీయూ నాయకులు పాల్గొన్నారు.